




కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 22 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# ప్రతి బ్యాచ్‌కు గుర్తుగా మొక్కలు నాటాలి...

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**


విద్యార్థినులు విద్యావకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. కళాశాలలో డిజిటల్ ల్యాబ్ లో ఆన్ లైన్ ద్వారా ఐఐటి, జేఈఈ వంటి వివిధ పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణను పరిశీలించి, కళాశాలలో మౌళిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఐఐటి, జేఈఈ ప్రవేశాలపై మిగతా 2లో..

## ఎఫ్‌సీఐలో మహిళలపై లైంగిక వేధింపులు

- సబ్ కాంట్రాక్టర్ రవికుమార్‌ని వెంటనే అరెస్టు చేయాలి

3





## అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి

4

## గ్రామసభలు ప్రారంభం

- 24 దాకా నిర్వహణ.. 4 పథకాల కోసం అర్హుల గుర్తింపు
- అర్హత ఉన్నా పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తుల స్వీకరణ
- గ్రామసభల్లో జాబితా ప్రదర్శన.. 26న పథకాల ప్రారంభం

5

## కేసీఆర్, కేటీఆర్ అంటే కాంగ్రెస్‌కు భయమెందుకు

- కమీషన్ల కోసమే సీతారామకు అదనపు కేటాయింపులు: ఎమ్మెల్సీ తాతా మధు
- ప్రతీ నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందించాలి: మాజీ ఎమ్మెల్యే సండ్ర

4



## బాధితునికి వితరణ చేస్తున్న గౌసుద్దీన్

- రోడ్డు ప్రమాద బాధితునికి గౌసుద్దీన్ ఆర్థిక సహాయం
- బిఆర్ఎస్ మైనార్టీ జిల్లా నేత షేక్ గౌసుద్దీన్



**కారేపల్లి కెరటం న్యూస్ ప్రతినిధి**

కారేపల్లిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా సేవాభావంతో వారిని ఆదుకోవడమే తన లక్ష్యమని అందుకు అనుగుణంగానే పలు పేద కుటుంబాలకు తనకున్న దాంట్లో వితరణ చేస్తున్నానని జిల్లా మైనార్టీ నేత షేక్ గౌసుద్దీన్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండల కేంద్రానికి చెందిన షేక్ జాఫర్ జామై మసీదులో మోజన్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ ఉండగా గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ తన మిత్రులతో కలిసి షేక్ జాఫర్ మోజన్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఐదువేల రూపాయల నగదుగా వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్,సద్దాం హుస్సే న్,అబ్దుల్ వాహెబ్,ఫిరోజ్,యాకూబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## డిప్లొమా ఫలితాల్లో యస్.బి.ఐ.టి విద్యార్థుల విజయ దుందుభి



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

సోమవారం స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యూకేషన్ వారు ప్రకటించిన డిప్లొమా ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలను సాధించారు. సి.యస్.సి. విభాగము నుండి 4 గురు, ఈ.సి.ఈ., విభాగము నుండి 3 గురు, ఈ.ఈ.ఈ. నుండి 2 విద్యార్థులు 9.8 మార్కులు సాధించారు. సి.యస్.సి. నుండి 11 మంది, ఈ.సి.ఈ., నుండి 7 గురు, ఈ.ఈ. ఈ. నుండి 4 గురు విద్యార్థులు 9.5 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డా యస్. శ్రీనివాసరావు, ఏ.ఒ. జహీరుద్దీన్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

# ప్రతి బ్యాచ్‌కు గుర్తుగా మొక్కలు నాటాలి...

(మొదటిపేజీ తరువాయి..)



ఆన్లైన్ కోచింగ్ తో పాటు వివిధ కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులకు నిపుణులచే అవగాహన కల్పించాలని, అదే విధంగా పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణలో కూడా నిపుణులను ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన అవగాహన అందేలా చూడాలని తెలిపారు. కళాశాలలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్లు సరిపోను ఉన్నట్లు, త్రాగునీటికీ ఇబ్బంది లేదని, కిచెన్ రూమ్ వర్షానికి కురుస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో జిమ్ సామాగ్రి నీడలో ఏర్పాటు చేయాలని, పిల్లలు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల కాంపౌండ్ చుట్టూ గ్రీనరీ ఉండే విధంగా మొక్కలు నాటాలని, ప్రతి విద్యార్థుల బ్యాచ్ కు గుర్తుగా కిచెన్ గార్డెన్ లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలలో ఎక్కడైనా విద్యుత్ లూజ్ వైర్లు ఉంటే గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, సౌకర్యాల విషయమై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆడపిల్లలకు గతంలో చదువుకునే అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం ఉన్న విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రతి రోజు గుర్తుకు తెచ్చుకోవాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత మనం మరో 10 మందికి



మార్గదర్శనం చేస్తూ, వారు ఎదిగేలా సహాయ సహకారాలు చేయాలని అన్నారు . మంచి ఆహారం తీసుకుంటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, శిక్షణా సహాయ కలెక్టర్ లు విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమానికి కృషి చెయ్యండి...





- రైతు సంఘాల ప్రతినిధుల సూచన
- మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లకు సత్కారం...

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

నూతనం గా భాధ్యతలు చేపట్టిన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా యరగర్ల హనుమంత రావు వైస్ చైర్మన్ గా తల్లాడ రమేష్ ను మంగళవారం మార్కెట్ చైర్మన్ ఛాంబర్ లో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు నల్లమల వెంకటేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (సిపిఐ)జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ తదితర రైతు సంఘాల నాయకులు ఘనం గా సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది.
ఈ సందర్భంగా రైతు నాయకులు పాలక వర్గం పూర్తిగా రైతుల పక్షాన నిలబడాలని అలాగే మార్కెట్ లో రైతులకు మోసానికి గురి కాకుండ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు.

# ఎఫ్‌సీఐలో మహిళలపై లైంగిక వేధింపులు...

- సబ్ కాంట్రాక్టర్ రవికుమార్‌ని వెంటనే అరెస్టు చేయాలి

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్**




ఖమ్మం సారధి నగర్ ఎఫ్ సి ఐ గోదాములో పనిచేసే మహిళా కార్మికులపై లైంగికంగా వేధిస్తున్న కాంట్రాక్టర్ రవికుమార్ నీ వెంటనే అరెస్టు చేయాలి. అరెస్టు చేయనీ పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఎఫ్ సి ఐ గోదామును ముట్టడి చేస్తామని సిఐటియు ఖమ్మం జిల్లా నాయకులు వై విక్రమ్, సీన్ సిఐటియు జిల్లా నాయకులు భూక్య శ్రీనివాసరావు, మహిళా సంఘం త్రి టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన అన్నారు. ఈరోజు ఖమ్మం సారధి నగర్ ఎఫ్సీఐ గోదాము ముందు సబ్ కాంట్రాక్టర్ రవి కుమారుని అరెస్టు చేయాలని కోరుతూ గోదాం గేటు ముందు ధర్నా నిరసన కార్యక్రమం చేయడం ఈ సందర్భంగా సిఐటియు ఖమ్మం జిల్లా నాయకులు వై విక్రమ్, సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాసరావు, మహిళా సంఘం త్రీ టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన లు మాట్లాడుతూ ఖమ్మం సారధి నగర్ ఎఫ్సిఐ గోదాములలో సుమారు 40 సంవత్సరాలునుండి మహిళా కార్మికులు గోదాములలో పనిచేస్తా ఉన్నారు. కొంతకాలం నుండి ఇప్పుడు వచ్చిన సబ్ కాంట్రాక్టర్ రవికుమార్ గోదాములో పనిచేస్తున్న మహిళలపై లైంగికంగా వేధిస్తూ ఉన్నాడు. మహిళలు పనిచేసే చోటుకు వచ్చి వాళ్లని తాకరాని చోట తాకటం వచ్చి భయపెట్టడం కావాలనే అర్ధరాత్రి వరకు పని చేయించడం ఎప్పుడు పడితే అప్పుడు ఫోన్లు చేసి పనుంది రమ్మని చెప్పడం మహిళలందరూ కూడా నన్ను బావ మామ అని పిలవాలని లేకుంటే మిమ్మల్ని పనిలో నుంచి తొలగిస్తానని చెప్పడం ఇలా మహిళలని వేధిస్తూ బెదిరిస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం లింగంపల్లి లత అనే మహిళ ఆమెను గోదాములో పనిచేస్తూ ఉండగా అత్యాచారం చేయడానికి ప్రయత్నం చేశాడు ఆమె ఎదురు తిరగడంతో ఆమెను కొట్టడం కూడా చేశాడు ఒంటిపై గాయాలు కూడా అయినాయి మహిళా వెంటనే తమ తోటి మహిళలతోటి మరియు సిఐటియు ప్రతినిధి బృందం తోటి ఖమ్మం పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం జరిగింది కానీ ఇంత మటుకు అతని మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం గానీ అరెస్టు చేయడం గాని పోలీసులు చేయలేదు. ఆ విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా నాయకత్వం ఈరోజు సారధి నగర్ ఖమ్మం ఎఫ్సీఐ గోదాం గేటు ముందు ధర్నా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. వెంటనే రవికుమార్ ని అరెస్ట్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వై విక్రం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రేపు ఎఫ్సీఐ గోదామును ముట్టడికి పిలిపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు సిఐటియు 3 టౌన్ కన్వీనర్ యర్రా మల్లికార్జున్, షేక్ హిమామ్, శీలం వీరబాబు, యర్రా నగేష్, త్రీ టౌన్ మహిళా సంఘం నాయకురాలు బండారు సునీత, కన్నె కంటి శ్రీనివాసచారి, రాము,ఇంకా ఎఫ్ సీ ఐ గోదావరిలో పనిచేసే మహిళలు పాల్గొన్నారు.

# గ్రామ సభను అడ్డుకున్న తీగలబంజర గ్రామస్తులు



**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

కొణిజర్ల మండలం తీగలబంజర గ్రామపంచాయితీ లో ఈ రోజు నిర్వహించిన గ్రామసభ ను గ్రామస్తులు అడ్డుకోవడం జరిగింది. గ్రామంలో సక్రమంగా సర్వే నిర్వహించకుండా... గ్రామంలో ఉన్న వారి పేర్లు లిస్ట్ లో రాకుండా... గ్రామంలో లేని వారి పేర్లు లిస్ట్ లో రావడంతో గ్రామంలోని ప్రజలు అధికారుల ను నిలదీయడం జరిగింది. తీగలబంజర గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించకుండా అధికారులు ఇష్టానుసారంగా పేర్లు నమోదు చేసుకొని గ్రామంలో అసలు స్థలం ఇళ్లు లేని వారి పేర్లు రేషన్ కార్డు లో మరియు ఇందిరమ్మ ఇళ్ళ లో రైతు భరోసా లో పేర్లు లిస్ట్ లో రావడంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన తెలియచేయడం జరిగింది.ఎప్పటినుండో గ్రామంలో ఉన్నవారి పేర్లు లిస్ట్ లో రాకపోవడంతో వారు అధికారులను నిలదీశారు. తిరిగి మరలా గ్రామంలో సర్వే నిర్వహించి అసలైన పేద ప్రజలకు పథకాలు అదేవిధంగా చేసే వరకు గ్రామసభ నిర్వహించకుండా ఉండాలని స్థానికులు ప్రత్యేక అధికారి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRS గ్రామ శాఖ అధ్యక్షులు సయ్యద్.రహీం, సైదా,నసీర్,అబ్దుల్, మోసిన్,యాకుబ్ పాషా,మాజీ సర్పంచ్ లాల్ సింగ్,యల్లప్ప, శేఖర్,శ్రీను,చందూలాల్,మాజీ ఎంపీటీసీ మీటు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అంకతి వెంకన్న ఆశయాలను కొనసాగిస్తాం :సిపిఎం

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**




సిపిఎం త్రీ టౌన్ మాజీ నాయకులు అంకతి వెంకన్న గారి ఆశయాలను నిరంతరం కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ఖమ్మం త్రీ టౌన్ 29వ డివిజన్ ప్రకాష్ నగర్ లో అంకతి వెంకన్న గారి మూడో వర్ధంతి సిపిఎం త్రీ టౌన్ నాయకులు సోమవరపు సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగింది ముందుగా సిపిఎం జెండాను రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఆవిష్కరించారు అదేవిధంగా అంకిత వెంకన్న గారి చిత్రపటానికి సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ వర్ధంతి సభకి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ అంకతి వెంకన్న గారు చివరి శ్వాస వరకు సిపిఎం పార్టీలోనే కొనసాగారని ప్రకాష్ నగర్ లో కొంతమంది స్వార్థపరులు సిపిఎం పార్టీకి ద్రోహం చేయాలని కుట్రలు చేసిన సందర్భంలో అంకతి వెంకన్న గారు ధైర్యంగా నిలబడి ఈ ప్రాంతంలో పార్టీని నిలబెట్టారని వారి ఈ సందర్భంగా కొనియాడారు అంకతి వెంకన్న గారు ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో ప్రజలకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండే వారిని ఈ ప్రాంతం ప్రజలు అంకిత వెంకన్న గారిని చాలా బాగా ఆదరించే వారిని సిపిఎం పార్టీ ఏ పిలుపు ఇచ్చిన జయప్రదం చేసేవాడని పార్టీ కార్యక్రమాలలో చాలా చురుకుగా పాల్గొనే వాడని సొంత పని కంటే పార్టీ పనికి ఎక్కువ సమయం కేటాయిచ్చేవారని ఇలాంటి వ్యక్తి లేకపోవడం పార్టీకి తీరని లోటు అని తెలిపారు అదేవిధంగా గుమస్తాల సంఘం కార్యదర్శిగా ఉంటూ గుమస్తాల సమస్యల మీద కూడా నిరంతరం పనిచేసేవారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు అలాంటి వ్యక్తి అంకతి వెంకన్న గారు ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దానికోసం నిరంతరం కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ వర్ధంతి సభ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాసరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు, డివిజన్ కమిటీ సభ్యులు యర్రా రంజిత్ ,ఎస్.కె ఇమామ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు, సిపిఎం త్రీ టౌన్ నాయకులు ఎస్కే బాబు, నాయని నరసింహారావు , ఎస్కే మస్తాన్, అంకతి వెంకన్న గారి కుమారుడు అంకతి సతీష్, ప్రకాష్ నగర్ సిపిఎం బాధ్యులు వట్నాల బాబు, సర్వసిద్ధి నాగేశ్వరరావు, పేరబోయిన విష్ణుమూర్తి గౌరబోయిన సోమయ్య, కోతుల నరసింహారావు, కొల్లు విద్యాసాగర్, ప్రణికుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు జాగ్రత్త వహించాలి

- భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే పథకాల కోసం నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రజల సలహాలు సూచనలు స్వీకరించి లబ్ధిదారుల ఎంపికలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అధికారులు జాగ్రత్త వహించాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పాలన గ్రామసభలు మంగళవారం ప్రారంభమైన నేపథ్యంలో దుమ్ముగూడెం. మండలం నరసాపురం. గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని గ్రామసభను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు తప్పక అంది తీరుతాయని అన్నారు. వ్యవసాయ ఆమోదయోగ్యమైన భూములకు రైతు భరోసా మరి కొద్ది రోజులలోనే రైతుల ఖాతాలలో జమ అవుతుందని అన్నారు. మూడు రోజులు పాటు జరిగే గ్రామ సభలు ప్రజలు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు తదితర పథకాల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని అలాగే గ్రామ సభలు పలు పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాలను పరిశీలించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, ఐకెపి ఎపిఎం హేమంతిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాచారచన డ్రాయింగ్ వకృత్వ పోటీలు

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

జనవరి 25 న జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లక్ష్మీనగరం మండల విద్యా వనరుల కేంద్రం కార్యాలయం లో మండల స్థాయి లో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పలు విభాగాలలో విద్యార్థులు ప్రథమ స్థానం లో నిలిచారు. వీరిని బుధవారం నియోజకవర్గం స్థాయి పోటీలు కు పంపనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో పర్ణశాల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఏ జే ప్రభాకర్, ఉపాధ్యాయులు,శ్రీధర్, రమేష్,విద్యార్థులు పాల్గొన్నారు.



## నాటి నుండి నేటి వరకు ఎర్రజెండాను వీడని వాగే నాగయ్య



**దుమ్మగూడెం కెరటం న్యూస్**

నాడు ఎత్తిన ఎర్రజెండాను తుది శ్వాస విడిచే వరకు వీడని కమ్యూనిస్టు వాగెనాగయ్య అని తెలుగుదేశం దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కొమరం దామోదర్ రావు అన్నారు. వృద్ధాప్యం అనారోగ్యంతో దుమ్ముగూడెం మండల పరిధి ముసలిమడుగు గ్రామంలో బాగా నాగయ్య తుది శ్వాస విడవగా ఆయన మృతదేహానికి దామోదర్ రావు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్ల ప్రాంతంలోవ్యవసాయ కూలి రేట్లు పెంపుదల ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నాగయ్య భూస్వాములు ఎన్ని బెదిరింపులకు పాల్పడినా,వెరువక,కొమరం రాజేశ్వరమ్మ నాయకత్వంలో పనిచేసి 14 రోజులపాటు కూలి సమ్మె నిర్వహించి కూలి రేట్లు. 2రూపాయలనుండి 4రూపాయలు పెంచుకున్నారని ఆయన గుర్తు చేశారు. .1978సం"లో చర్ల, దుమ్ముగూడెం ప్రాంతాల్లో ప్రజలకు మనోధైర్యం కల్పించే ఉద్దేశంతో పార్టీ నాయకులు లారీలో చింతూరు,వి.ఆర్.పురం కార్యకర్తలతో విల్లంబులు చేతపట్టించి,మే 1న మారుమూల ప్రాంతాల్లో జైత్రయాత్ర లా ప్రచారం నిర్వహించారు.ఆసమయంలో నాగయ్య కూడా కలిసి పనిచేశారని అలాంటి పార్టీ కార్యకర్త భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు

## వికలాంగునికి ట్రై సైకిల్ పంపిణీ





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ తరుపున డా.ద్వారకానాథ్ రెడ్డి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం యూనిట్ తరపున మానవత్వం చాటుకున్నారు. తమ అసోసియేషన్ తరపున ఖమ్మం జిల్లా బుట్టాయగూడెం గ్రామానికి చెందిన వికలాంగుడికి ట్రై సైకిల్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే జగదీష్ బాబు మ్యాక్స్ కేర్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ బి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ధి చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని





ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ధి పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తును విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మొదటి రోజు 208 గ్రామ పంచాయతీలలో, 42 మున్సిపల్ వార్డులలో మొత్తం 250 సభలు ప్రశాంతంగా జరిగాయని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు అధికంగా దరఖాస్తులు అందించారని, ప్రతి దరఖాస్తులు పరిశీలిస్తూ విచారించి అర్హులైన ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# కేసీఆర్, కేటీఆర్ అంటే కాంగ్రెస్ భయమెందుకు

- **ముగ్గురు మంత్రులున్నా జిల్లాకు ఒరిగిందేమీ లేదు...**
- **రాజ్యాంగేతర శక్తులుగా మల్లు నందిని, దయాకర్ రెడ్డి**
- **కమీషన్ల కోసమే సీతారామకు అదనపు కేటాయింపులు: ఎమ్మెల్సీ తాతా మధు**
- **ప్రతీ నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందించాలి: మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



కేసీఆర్, కేటీఆర్ పేరు వింటేనే కాంగ్రెస్ పార్టీ నేతలకు భయమేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఎద్దేవా చేశారు. అబద్ధపు పునాదుల మీద అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నదని, ప్రశ్నించే వారిపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులు పెడుతున్నదని తాతా మధుసూదన్ ఆరోపించారు. ఇందులో కొందరు అధికారులు కాంగ్రెస్ నాయకులుగా వ్యవహరిస్తున్నా రని, భవిష్యత్లో వారు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుం దని హెచ్చరించారు. ఖమ్మం నగరంలోని తెలంగాణ భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీబీఆర్ఎస్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ రోజులను సీఎం రేవంత్ రెడ్డి తలపిస్తున్నారని, జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సోదరులు, ఖమ్మం జిల్లాలో మల్లు నందిని, దయాకర్ రెడ్డి లు రాజ్యాంగేతర శక్తులుగా పని చేస్తున్నారని ఆరోపించారు. జూలూరుపాడు నుంచి ఏన్కూరు వరకు లింక్ కెనా లను మాత్రం రూ.200 కోట్లతో పూర్తి చేశారని, ఇందులో 8 నుంచి 12 శాతం కమీషన్లు దండుకున్నారని ఆరోపించారు. అలాగే రూ.13 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టు పనులు మొద లుపెట్టి మేజర్ కాల్వలు, ఇతరత్రా పనులు 90 శాతం పూర్త యితే... కాంగ్రెస్ ప్రభుత్వం రూ.900 కోట్లకు అదనంగా ప్రతిపాదనలు సిద్ధం చేయడం వెనుక ఉన్న మతలబు ఏమిటో నీటి పాదరుల శాఖ మంత్రి సమాధానం చెప్పాలని తాతా మధు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కమీషన్ల పేరుతో దండుకోవడానికి సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతానని చెప్పిన రేవంత్ మైలారం ప్రజలకు మద్దతు ఇచ్చిన హక్కుల నేత హరగోపాల్ ను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. కేటీఆర్, హరీశ్రావులను అరెస్ట్ చేస్తే బీఆర్ఎస్ ను లేకుండా చేయాలని రేవంత్రెడ్డి పగటి కలలు కంటు న్నాడని, ఇవేవీ నెరవేరవన్నారు.

**పొంగులేటి అవినీతిని కాంగ్రెస్ నేతలే చెబుతున్నారు...**

పొంగులేటి అవినీతి గురించి సాక్షాత్తు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తాతా మధు ప్రదర్శించారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ ప్రజాపాలనలో పలు పథకాలకు దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం మళ్లీ గ్రామసభల పేరుతో దరఖాస్తులు స్వీకరించడం ఏమిటని ప్రశ్నించారు. రేషన్ కార్డుల జాబితాను విడుదల చేసిన ప్రభుత్వం అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు ఇస్తున్నదని, కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇచ్చినప్పుడు ఇక గ్రామసభలు ఎందుకని ప్రశ్నించారు. ప్రతి పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు ఆర్జేసీ కృష్ణ, బొమ్మెర రామ్మూర్తి, శీలంశెట్టి వీరభద్రం, బల్లెం వేణుగోపాల్, ఖమర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు ప్రారంభం

- **24 దాకా నిర్వహణ.. 4 పథకాల కోసం అర్హుల గుర్తింపు**
- **అర్హత ఉన్నా పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తుల స్వీకరణ**
- **గ్రామసభల్లో జాబితా ప్రదర్శన.. 26న పథకాల ప్రారంభం**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభల నిర్వహణకు వేళైంది. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిఒచనున్నారు. అనంతరం.. ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది. ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీ-సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్ధిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. దాని ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం రాబట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహిఒచారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ వచ్చే అభ్యంతరాలు, అభ్యర్థనలను ఆధారంగా చేసుకొని తుది అర్హుల జాబితాను సిద్ధంచేయ నున్నారు. సాగుకు యోగ్యమైన భూమికి ఎకరాకు ఏడాదికి రైతుభరోసా కింద రూ.12వేలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని ఉపాధి కూలీలకు ఏటా రూ.12వేలు రెండు విడతల్లో అందించనున్నారు. నిరుడు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వారికే



ఇందిరమ్మ భరోసా పథకం వర్తించనుంది. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందనున్నాయి. ప్రజాపాలన, కులగణన సర్వేతోపాటు 2014నుంచి ఇప్పటివరకు కొత్తరేషన్ కార్డుల కోసం మీసేవ ద్వారా సమర్పించిన దరఖాస్తులను సాంకేతిక సమాచారం ద్వారా అర్హులను గుర్తించారు. వాటి ఆధారంగా ఆ కుటుంబాల వద్దకువెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గ్రామ, వార్డు సభల్లో ఆమోదం తర్వాత కొత్తకార్డుల జారీకి చర్యలు చేపట్టను న్నారు. ఇదిలాఉండగా.. సర్వేలో పేర్లు రానివారు తిరిగి గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించొచ్చునని అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ప్రజలకు వారు భరోసా కల్పిస్తున్నారు.

# గ్రామసభలో పాల్గొన్న కోరం కనకయ్య, మేకల మల్లిబాబు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

దేశ చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడి ఏడాది తిరగకముందే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, రాబోయే రోజులలో ఇంకా పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించమన్నదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. కామేపల్లి మండలం పండితాపురం రిక్కి తండా బండిపాడు గ్రామాల్లో ఎంపీడీవో రవీందర్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి పేదలకు రేషన్ కార్డులు జాబితాను ప్రకటించారు. ఇంకా జాబితాలో లేని రేషన్ కార్డు లబ్ధిదారులు మరియు దరఖాస్తు చేయనివారు కూడా తిరిగి గ్రామ సభలలో, ఎండివో ఆఫీసులో దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గతంలో కీర్తిశేషులు రాంరెడ్డి వెంకట్ రెడ్డి గారి హయాంలో కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఈ గ్రామంలో పేద ధనిక కులాలకతీతంగా దాదాపు 500 ఇళ్లకు పైగా మంజూరు చేశారని, గ్రామంలో 80% పైగా రేషన్ కార్డులు ఇచ్చారని తెలిపారు. పండితాపురం గ్రామంలో గత 50 సంవత్సరాలు క్రితం ఇండ్లు మంజూరు చేసింది



కాంగ్రెస్ పార్టీ అని, ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఇండ్లు మంజూరు అయ్యాయని, తిరిగి ఈనాడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇండ్లు రేషన్ కార్డులు మంజూరు అవుతున్నాయని, పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆలోచిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు లాంటి ఆరు గ్యారెంటీ పథకాల అమలతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని, ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి పథకాలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే తప్ప మిగతా పార్టీల వారు పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. గత ప్రభుత్వం లక్షల కోట్ల అప్పు చేసి పేద ప్రజల నెత్తిన భారం వేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటుందని హర్షం ప్రకటించారు. గ్రామ సభకు ముందు మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించి, ర్యాలీతో ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతేఅహమ్మద్, మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం హనుమంతరావు, తోటకూరి శివయ్య దమ్మాలపాటి సత్యనారాయణ, భానోత్ నరసింహ నాయక్, బొడ్డు లక్ష్మీనారాయణ, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు బొమ్మ గాని పిచ్చయ్య కారెంగుల నాగరాజు, మొగిలి శ్రీను బత్తుల అనూష, బండి ఎల్లయ్య బాధావత్ నాగరాజు, సీఐ తిరుపతి రెడ్డి, ఎస్సై సాయికుమార్, స్పెషల్ ఆఫీసర్ వి మధు, తహసిల్దార్ సుధాకర్ సిడిపిఓ దయామణి, ఏపిఎం శ్యామ్ ఏపీవో శ్రీరాణి, పంచాయతీ కార్యదర్శి శంకర్, ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## కేంద్ర సంఘాన్ని కలిసిన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

మంగళవారం హైదరాబాదులోని టిఎన్జీవోస్ భవన్ నందు టిఎన్జీఓస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, టిజేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్ మరియు కార్యదర్శి ఎస్.ఎం. హుస్సేయిని ముజీబ్ లను నూతనంగా ఎన్నికైన ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కార్యవర్గము కలిసారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమాలకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉన్నదని ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నూతన కార్యవర్గం అదే స్ఫూర్తితో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వానికి కేంద్ర సంఘం పూర్తిస్థాయిలో తమ సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేశారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేసి ఖమ్మం జిల్లా కమిటీలోని ప్రతి ఒక్క కార్యవర్గ సభ్యులు ఉద్యోగులతో మమేకమై వారి సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేయాలని వారు సూచించారు. ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ నాయకత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ కేంద్ర సంఘ కోశాధికారి రామినేని శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్,ముత్యాల సత్యనారాయణ గౌడ్ టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొనిదెన శ్రీనివాస్ ఇరిగేషన్ ఫోరం రాష్ట్ర ట్రెజరర్ పూసపాటి శ్రీనివాస్, టీఎన్జీఓ రాష్ట్ర నాయకులు జడ్,ఎస్.జైపాల్ విజయ్ కుమార్ అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులు ఎర్రా రమేష్,దేవత్ కరణ్ సింగ్, ఎస్. లలిత కుమారి, సహాయ కార్యదర్శులు భూసా చంద్రశేఖర్, యాకూబ్ పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికా రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరి పెద్దినేని రాధాకృష్ణ పబ్లిసిటీ సెక్రటరి ఎర్రమల్ల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి,అస్లాం నెల్లూరి విజయ, మొదలగు వారు పాల్గొన్నారు.

## నియామకాలు పూర్తి చెయ్యాలి...

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

టీఎస్ పీఎస్ సీ 2022 లో ఇచ్చిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వసతిగృహ సంక్షేమ అధికారుల పరీక్ష జరిగి వెరిఫికేషన్ పూర్తయినా ఇంకా తుది ఫలితాలు విడుదలలో జాప్యన్ని నిరసిస్తూ తుది ఫలితాలు.. మరియు నియామకాలు వెంటనే పూర్తిచేయ్యాలని హెచ్ డబ్ల్యూఓ 1:2 అభ్యర్థులు టీజీ పీఎస్ సీ దగ్గర నిరసన చేపట్టి సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చారు.... అలాగే ఎంపీ అర్ కృష్ణయ్య ని కలిపి నియామకాలు తొందరగా జరిపి జాప్యాన్ని నివారించాలని తెలిపారు.... దీనిలో జోన్సన్ బాబు, చందు, విట్టల్ శ్రీధర్... తదితర వివిధ జిల్లాల నుండి వచ్చిన హెచ్ డబ్ల్యూ ఓ అభ్యర్థులు ఉన్నారు.

# కొనసాగుతున్నవిద్యుత్ ఆర్టిజన్ రిలే నిరాహార దీక్షలు

- **రెండవ రోజు ప్రారంభించిన మూడిక శ్రీనివాస్ గంట శ్రీనివాస్**
- **సంఘీభావం తెలిపిన సిఐటి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

విద్యుత్ సంస్థలలో రాష్ట్రవ్యాప్తంగా 20 వేలమంది ఉన్న ఆర్టిజన్ కార్మికులను గతంలో కాంట్రాక్టు కార్మికుల నుండి సంస్థలో విలీనం చేసుకున్నారు కానీ పర్మినెంట్ ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు , సెలవులు రిటైర్మెంట్ బెనిఫిట్ లు వేరుగా ఉన్నాయి . ఒకే సంస్థలో పనిచేసే ఉద్యోగులకు రెండు రకాలైన విధివిధానాలు ఉండడాన్ని వ్యతిరేకిస్తూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు రెండో రోజు కొనసాగాయి . ఐదు రోజులు చేసే కార్యక్రమాల్లో మిగతా రోజులకు కూడా దీక్షలు కొనసాగుతాయని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్మికులను కన్వర్షన్ చేయడం వల్ల సంస్థల మీద పెద్ద భారం పడదని నాయకులు తెలియజేశారు . ఈ ధర్నాను ఉద్దేశించి 1535 నాయకులు ముడిక శ్రీనివాసరావు , సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రసాద్ మాట్లాడి సంఘీభావాన్ని తెలియజేసినారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం యాజమాన్యం కల్పించుకొని చర్చలకి పి లిసి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు . లేనియెడల కార్మికులను సమీకరించి ప్రత్యక్ష ఆందోళనకు దిగునున్నట్లు వారు తెలియజేశారు. ప్రభుత్వం పట్ల , సంస్థ పట్ల తమకు పూర్తి నమ్మకం ఉందని ఈ సమస్యను వారు పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు . దీక్షలో పాల్గొన్నవారు. నాయకులు అన్వర్ , జేఏసీ చైర్మన్ గంట శ్రీనివాసరావు , కన్వీనర్ ఉపేందర్ , జె నరేష్ , కె



నాగరాజు , ఎల్వీ కృష్ణారావు , వై కోటేశ్వరరావు , కె. నరసింహారావు , ఎస్.కె సైదులు , డి. గోపి , తేజావత్ , ఆనందరావు , శ్రీకాంత్ , వి. నరేందర్ , ఎన్ కోటేశ్వరావు , ఎస్.డి , అజారుద్దీన్ , సాంబశివరావు , సతీష్ , నరేష్ బాబు , ఎస్ కె బషీర్ ఉద్దీన్ , టి.నాగేశ్వరరావు , కె. రవి , బి.హరి నారాయణ , తదితరులు పాల్గొన్నారు.